## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 04 | సంచిక: 140 | సోమవారం, డిసెంబర్,15 2025 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా
# నితిన్ నబీన్



★ బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నియామకం

★ నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు

★ ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్


★ వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ

### బ్యాలెట్ పేపర్ ఎలక్షన్స్‌లో పోటీ చేయండి'
# బీజేపీకి ప్రియాంక గాంధీ సవాల్

● 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్'- ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ

● ధర్నాలో పాల్గొన్న రాహుల్‌గాంధీ, ఇతర ఏఐసీసీ నేతలు

● భారతీయులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.



ఢిల్లి : బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆదివారం తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ సర్కార్? దేశంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. భారతీయులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడం లేదని, ఓటు చోరీ జరుగుతున్నా, ఎన్నికల్లో బహిరంగంగా డబ్బులు పంచిపెడుతున్నా, ఈసీ కళ్లు మూసు కుంటోందని అన్నారు. దమ్ముంటే బీజేపీ బ్యాలెట్ పేపర్ ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. కానీ అలా చేస్తే వారు ఎన్నటికీ గెలవరని అందరికీ తెలుసని అన్నారు. బిహార్?లో ఓడిపోయినందుకు నిరుత్సాహపడవాల్సిన అవసరం లేదని,

## మోదీ, అమిత్ షా కలిసే ఓట్ చోరీ
# సత్యమే అన్నింటి కంటే ముఖ్యం


రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ మహాధర్నా- రాహుల్ గాంధీ హాజరు

"మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు.



ఢిల్లి : నరేంద్ర మోదీ, అమిత్‌షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ విషయం అందరికీ తెలుసని అన్నారు. ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఓట్ చోర్-గద్దీ ఛోడ్ పేరు దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా ధర్నాలో పాల్గొన్న రాహుల్ గాంధీ, ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు. "మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. మిగతా..2లో

## "గుట్టు".. అధిష్ఠానం ముందు.. "రట్టు".. అయితే..??




– నాయకుడి "నీడ" పై అనుమానాలు: పార్టీలో కలవరం..!!

– ప్రజా నాయకుడు..! నాయకుల.. "గుట్టు".. రట్టుయితే..!!

– "ఉన్నది పోయా ఉంచుకున్నది పోయా" అన్న..

"చందంగ".. ఉంటుంది, అంటున్న విశ్లేషకులు..

కార్యకర్తలు..!!

2లో

## ఓట్ చోరీ, ఎస్ఐఆర్ ద్వారా అక్రమంగా
# గెలవాలని బీజేపీ చూస్తోంది

▶▶ ఢిల్లీలో 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' పేరుతో కాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ

▶▶ ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


వివరాలు 2లో..

హైదరాబాద్: : రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్? రెడ్డి ప్రసంగించారు. 240 సీట్లకు పరిమితం చేశారు : 'మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు. కానీ గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో

## కేసీఆర్‌కు హరీశ్‌రావుతో ప్రమాదం..
# జాగ్రత్తగా ఉండాలి



ఏ క్షణంలోనైనా హరీశ్ వెన్నుపోటు పొడుస్తారని హెచ్చరిక

కేటీఆర్ సోషల్ మీడియాను

డబ్బుతో నడిపిస్తున్నారని ఆరోపణ

మంత్రి పదవిపై ఆసక్తి లేదు,

టీపీసీసీ అధ్యక్షుడిగానే సంతోషమంటూ వ్యాఖ్య

హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు

స్పష్టమైన విజన్ ఉందన్న టీపీసీసీ చీఫ్

# నూతన సంవత్సర వేడుకలకు పోలీసుల ఆంక్షలు




పబ్‌లు, హెూటళ్లు, బార్?ల నిర్వాహకులు 15 రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలని పోలీసుల సూచన

గైడ్‌లైన్స్ జారీ చేసిన హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్

హైదరాబాద్: : హైదరాబాద్ నగరం నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం అవుతోంది. ఈసారి మరింత వినూత్నంగా కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు నగరవాసులు ఎదురుచూస్తున్నారు. అయితే నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పలు కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు స్టార్? హెూటళ్లు, క్లబ్?లు, బార్?లకు కొన్ని నిబంధనలు విధించారు. మిగతా..2లో

## సిడ్నీ బీచ్‌లో ఉగ్రదాడి- కాల్పుల్లో 11 మంది మృతి- 29 మందికి గాయాలు



### ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో జరిగిన ఘటన

ఢిల్లి : ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఇద్దరు సాయుధ దుండగులు బీభత్సం సృష్టించారు. బాండీ బీచ్‌లో పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ఈ క్రమంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది మృతిచెందారు. 29 మంది గాయపడ్డారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6.30 గంటల సమయంలో కాల్పులు కలకలం రేపాయి. కాల్పులు మొదలైన వెంటనే అక్కడున్నవారు నేలపై పడిపోవడం, దాక్కోవడం, కొందరు సముద్రం వైపు పరుగులు తీయడం వంటి దృశ్యాలు చోటుచేసుకున్నాయి.

**నల్లటి దుస్తులు ధరించిన ఇద్దరు దుండగులు!**

## జగన్ పాలనలో
# రాష్ట్రం అస్తవ్యస్తం



★ వైసీపీ అధినేత జగన్‌పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

★ జగన్ హయాంలో ఏపీ అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణ

★ రాప్తాడు నియోజకవర్గంలో చెరువుకు జలహారతి ఇచ్చిన సునీత

★ చంద్రబాబు పాలనలోనే గ్రామాలకు నీళ్లు అందుతున్నాయని వెల్లడి

★ ప్రస్తుత పాలనతోనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని వ్యాఖ్య

# ఢిల్లీ బయలుదేరనున్న మంత్రి లోకేశ్

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది.

ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం కానున్నారు.




అమరావతి, డిసెంబర్ 14: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటన ఖరారైంది. సోమవారం అంటే.. డిసెంబర్ 15వ తేదీన ఆయన ఢిల్లీలో పర్యటించనున్నారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి నారా లోకేశ్ వేర్వేరుగా సమావేశం కానున్నారు. ఏపీకి చెందిన పలు సమస్యలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రుల దృష్టికి లోకేశ్ తీసుకెళ్లనున్నారు. అలాగే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను సైతం లోకేశ్ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం విజయవాడ నుంచి ఢిల్లీకి మంత్రి లోకేశ్ చేరుకోనున్నారు. కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్.. న్యూఢిల్లీ నుంచి నేరుగా విశాఖపట్నం చేరుకోనున్నారు. మంగళవారం విశాఖపట్నంలో జరిగే పలు కార్యక్రమాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు సైతం డిసెంబర్ 19వ తేదీన న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. అందుకోసం డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకుంటారు. ఆ రాత్రి పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు సమాచారం. అలాగే ఆ మరునాడు సైతం పలువురు కేంద్ర మంత్రులను కలిసి.. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, పథకాలు అమలు కోసం ఆర్థిక సాయం తదితర అంశాలను వారి దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్తారని తెలుస్తోంది. అదీకాక డిసెంబర్ 19వ తేదీ పార్లమెంట్ శీతకాల సమావేశం ఆఖరి రోజు. దీంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## అంధ మహిళా క్రికెటర్లకు గృహెూపకరణాలు
# పంపించిన పవన్ కల్యాణ్

★ అంధుల మహిళా క్రికెట్ జట్టు సభ్యులు దీపిక, కరుణకుమారి ఇళ్లకు గృహెూపకరణాలు పంపించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

★ పార్టీ నాయకుల ద్వారా చేరవేత




అమరావతి : అంధుల మహిళా ప్రపంచ క్రికెట్ కప్ గెలిచిన జట్టు సభ్యులు దీపిక, కరుణకుమారి ఇళ్లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గృహెూపకరణాలు పంపించారు. ఆ క్రికెట్ జట్టుతో శుక్రవారం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## హైదరాబాదులో మెస్సీ మేనియా...
# నగరానికి చేరుకున్న రాహుల్ గాంధీ

హైదరాబాద్‌లో జరగనున్న మెస్సీ ఫుట్‌బాల్ ఈవెంట్‌లో పాల్గొనేందుకే రాహుల్ గాంధీ పర్యటన ఖరారైంది. ఈ పర్యటన పూర్తిగా క్రీడలకు సంబంధించిందని, దీనికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. "రాజకీయాలకు అతీతంగా, ఈ రోజు పూర్తిగా క్రీడా స్ఫూర్తితో నిండి ఉంది. మనమంతా ఫుట్‌బాల్ ప్రేమికులం" అంటూ సోషల్ మీడియాలో పోస్టులు వెలువడ్డాయి. మెస్సీ వంటి ప్రపంచ స్థాయి ఆటగాడు హైదరాబాద్ రావడం, దానికి రాహుల్ గాంధీ వంటి జాతీయ నేత హాజరుకానుండటంతో నగరంలో ఫుట్‌బాల్ సందడి తారస్థాయికి చేరింది. ఈ కార్యక్రమానికి అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# కోల్‌కతాలో మెస్సీ ఈవెంట్ గందరగోళంపై ఏఐఎఫ్‌ఎఫ్ ప్రకటన

ఢిల్లీ : కోల్‌కతాలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పాల్గొన్న కార్యక్రమంలో జరిగిన గందరగోళం, నిర్వాహణ లోపాలపై అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ఒక ప్రైవేట్ ఏజెన్సీ నిర్వహించిన కార్యక్రమమని, దీని గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తేల్చిచెప్పింది. "వివేకానంద యువ భారతి క్రీడాంగణంలో జరిగిన పరిణామాలపై మేము తీవ్ర ఆందోళన చెందుతున్నాము. ఇది ఒక ప్రైవేట్ పీఆర్ ఏజెన్సీ నిర్వహించిన కార్యక్రమం. దీని ప్రణాళిక, నిర్వహణ లేదా అమలులో ఏఐఎఫ్‌ఎఫ్‌కు ఎలాంటి పాత్ర లేదు. ఈ కార్యక్రమ వివరాలను మాకు తెలియజేయలేదు, మా నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు" అని ఏఐఎఫ్‌ఎఫ్ సోషల్ మీడియాలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మెస్సీ తన 'గోట్ టూర్'లో భాగంగా సహచర అర్జెంటీనా ఆటగాడు రోడ్రిగో డి పాల్, ఉరుగ్వే సాకర్ స్టార్ లూయిస్ సువారెజ్ తో కలిసి కోల్‌కతా వచ్చాడు. తమ అభిమాన ఆటగాడిని చూసేందుకు వేలాది మంది అభిమానులు సాల్ట్ లేక్ స్టేడియానికి తరలివచ్చారు. అయితే, అధిక టికెట్ ధరలు, మెస్సీని చూసేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో అభిమానుల ఉత్సాహం నిరాశగా మారింది. ఇది కాస్తా తీవ్ర గందరగోళానికి, విధ్వంసానికి దారితీసింది. ఈ పరిణామాలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ ఘటనకు దారితీసిన నిర్వాహణ లోపాలపై విచారణ జరిపేందుకు కలకత్తా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో ఒక జ్యుడీషియల్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ ఘటనతో అంతర్జాతీయ స్టార్లతో కూడిన కార్యక్రమాలకు భద్రత, జన నియంత్రణ అంశాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

# అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ల పునరుద్ధరణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వం నిలిపివేసిన పింఛన్ల పథకాన్ని పునరుద్ధరించాలని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) నిర?యించింది. ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర?యం తీసుకున్నారు. దీని ద్వారా 4,929 మంది పేదలకు నెలకు రూ.5 వేల చొప్పున పింఛను అందనుంది. రాజధాని కోసం భూసమీకరణ జరిగినప్పుడు, భూమి లేక ఉపాధి కోల్పోయిన పేదల కోసం ప్రభుత్వం ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించింది. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు నిలిపివేయడంతో పాటు ఈ పింఛన్లను కూడా రద్దు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో, అమరావతి అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పింఛన్లను పునరుద్ధరించాలని సీఆర్‌డీఏ నిర?యించింది. ఈ విషయంపై సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ల కోసం త్వరలోనే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో గానీ, గ్రామసభల ద్వారా గానీ పేదలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ నిర?యంతో రాజధాని ప్రాంతంలోని వేలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభించనుంది.

# ఉదయం వినతి.. సాయంత్రానికి రోడ్డు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్..

వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

## సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్

ఈ పత్రాలను డిసెంబరు 15న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించాల్సి ఉంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వరకు వాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైసీపీ తెలిపింది. ఈ ర్యాలీలు, సంతకాల పత్రాల రవాణా సజావుగా సాగేందుకు అనుమతి అవసరమని, దీని కోసం అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో డీజీపీని కోరారు. తాడేపల్లికి పత్రాలు చేరుకున్న అనంతరం, డిసెంబరు 18న పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను కలిసి ఈ సంతకాల పత్రాలను అధికారికంగా సమర్పిస్తారని లేఖలో పేర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఈటల రాజేందర్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. స్థానిక ఎన్నికలు సహజంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఉంటాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని, కానీ గెలిచిన వారిలో చాలామందిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి వేతనాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్?బాల్ మ్యాచ్ ఆడుతున్నారని మండిపడ్డారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చుతున్నారని, కానీ పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి రేవంత్ రెడ్డి ఉప్పల్ స్టేడియంలో మెస్సీతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు.

## 400 ఎకరాల కోసం అలైన్‌మెంట్ చేంజ్..
# హరీశ్‌రావుపై కవిత తీవ్ర ఆరోపణలు

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మాజీ మంత్రి హరీశ్ రావు పై కవిత చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో కవిత మాట్లాడుతూ.. రెడ్డిపల్లి, చిప్పలతుర్తి, తుంకి ఈ మూడు గ్రామాల మధ్య హరీశ్ రావుకు చెందిన 400 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందన్నారు. ఈ క్రమంలోనే రీజినల్ రింగ్ రోడ్డు తో భూముల వాల్యూ పెరిగేందుకు ఆ ఫామ్‌హౌస్ పక్కనుంచే పోయేలా అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. అక్కడ ఓ ఫైవ్ స్టార్ రిసార్టు కూడా నడుపుతున్నారనే విషయాన్ని బయటపెట్టారు. ప్రస్తుతం కవిత చేసిన ఆరోపణలు నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి.

కోలాహలంగా ఫలక్‌నుమా ప్యాలెస్.. మెస్సీకి షేక్‌హ్యాండ్ ఇచ్చిన సీఎం రేవంత్

కాగా, మరోవైపు తెలంగాణ సర్కార్ హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40 కి.మీ. దూరంతో రెండు భాగాలుగా ఆర్ఆర్ఆర్ రోడ్డును నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటుగా టెండర్లు కూడా పిలిచింది. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై హెచ్ఎండీఏ ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. వంద మీటర్ల వెడల్పుతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల ఎనిమిది జిల్లాల మీదుగా వెళ్తుంది. ఈ నోటిఫికేషన్‌లో డిజిటల్ మ్యాప్‌తో పాటు, ఆర్ఆర్ఆర్ వెళ్లే సర్వే నంబర్ల వివరాలను కూడా వెల్లడించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రాజెక్టు కింద రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్, నల్గొండ, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలోని 33 మండలాలు, 163 రెవెన్యూ గ్రామ పంచాయతీలను కవర్ చేయనుంది. ఈ ప్రాజెక్టు వల్ల ఆయా ప్రాంతాల్లోని భూములకు విలువ పెరగడంతో పాటు, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా ఉపాధ్యాయులను మరువద్దు

మొదటి పేజీ తరువాయి

## విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా ఉపాధ్యాయులను మరువరాదు : మంత్రి లోకేశ్



"తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 35 పాఠశాలల్లో విద్యాతో పాటు విలువలను అందిస్తుంది డాన్ బాస్కో స్కూల్. పిల్లలకు విద్య ఎంత ముఖ్యమో అంతకన్నా విలువలు ముఖ్యం. డాన్ బాస్కో పాఠశాల ఇలానే 1000 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరుకుంటున్నా. మనం ఎక్కువ సమయం టీచర్స్?తోనే గడుపుతాం. నేను ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నాను అంటే నా ఉపాధ్యాయులే కారణం. అలాగే నేను కొన్నింటిలో వెనుకబడి ఉంటే మంత్రి నారాయణ నాకు వ్యక్తిగతంగా పాఠాలు చెప్పి ప్రయోజకుడ్ని చేశారు. అదేవిధంగా ప్రొఫెసర్ రాజిరెడ్డి నన్ను సొంత కుమారుడిగా చూసుకున్నారు." – నారా లోకేశ్, విద్యాశాఖ మంత్రి ఆ బోధనా పద్ధతి స్ఫూర్తిదాయకం : ప్రకాశం జిల్లా కొండపి మండలం జార్లపాలెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న మంచికంటి వెంకటేష్?ను మంత్రి లోకేశ్ అభినందించారు. ఆ మాస్టారు పిల్లల వికాసానికి బడినే కేంద్రంగా చేసుకొని అమలు చేస్తున్న బోధనా పద్ధతి స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల విరామ సమయంలో విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, తెలుగులో కథలు, కవితలు, వ్యాసాలు రాయించేలా తీర్చిదిద్దడం ప్రశంసనీయమని తెలిపారు. సెలవు రోజుల్లో విద్యార్థులను సమీప ప్రాంతాలలో విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తూ ప్రకృతి, పర్యావరణం, చరిత్రపై అవగాహన కల్పించడం విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. విద్యాలయాల్లో గ్రంథాలయాల ఆవశ్యకత వివరిస్తూ సెలవు రోజుల్లో మంచికంటి మాస్టారు చేపట్టిన ప్రచారం చాలా మంచి కార్యక్రమమని మంత్రి అభినందించారు. పాఠశాల విద్యార్థులకు కిట్లు : మరోవైపు పాఠశాలల్లో విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులోభాగంగా ఒకటి నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరంలో కిట్లను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రూ. 830.04 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సర్వేపల్లి రాధా కృష?న్ విద్యార్థి మిత్ర పేరిట రాష్ట్ర ప్రభుత్వం కిట్లను పంపిణీ చేస్తోంది. నోట్ బుక్‌లు, బెల్ట్, షూలు, బ్యాగ్, డిక్షనరీలు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, 3 జతల యూనిఫాం క్లాత్‌లను ఇవ్వనుంది. కిట్ల సేకరణ, పంపిణీ కోసం రూ. 157.20 కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వనుంది. టెండర్ల ప్రక్రియ ద్వారా కిట్ల సరఫరా, పంపిణీ దారులను నిర?యించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తిరువనంతపురం కార్పొరేషన్‌లో విజయం– ఇది కేరళ రాజకీయాల్లో కీలక మలుపన్న మోదీ

మొదటి పేజీ తరువాయి



**- ప్రధాని మోదీ, ఎక్స్? పోస్ట్?**

**బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ**

కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్ విజయం సాధించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్? ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో తన తిరువనంతపురం నియోజకవర్గంలో బీజేపీ చారిత్రక విజయం సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. అంతేకాదు 'ప్రజాస్వామ్యంలో ఉన్న సౌందర్యం' (బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ) ఇదే అని అభివరి?ంచారు. ఎక్స్? వేదికగా ఓ పోస్ట్? పెట్టిన శశిథరూర్?, 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్?నకు వచ్చిన తీర్పునైనా, లేదా తన నియోజకవర్గమైన తిరువనంతపురంలో బీజేపీకి వచ్చిన తీర్పునైనా, ప్రజల తీర్పును గౌరవించాల్సిందేనని' అన్నారు.

**వామపక్ష పార్టీలకు ఎదురుదెబ్బ**

మరోవైపు చూస్తే, ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి వామపక్ష పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. అందుకంటే గత 45 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న తిరువనంతపురం కార్పొరేషన్?ను కోల్పోయింది.


**కాంగ్రెస్? హవా**

వాస్తవానికి కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్? నేతృత్వంలోని యూడీఎఫ్? మంచి పనితీరు కనబరుస్తోంది. ఈ నేపథ్యంలో కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్? శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ఎల్?డీఎఫ్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించడాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఈ వారం ప్రారంభంలో కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు రెండు దశల్లో జరిగాయి. అయితే ప్రస్తుతమున్న ట్రెండ్? ప్రకారం, ఎల్?డీఎఫ్? కంటే యూడీఎఫ్? ఎక్కువ గ్రామ పంచాయితీలు, బ్లాక్? పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్?లలో ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అధికార ఎల్?డీఎఫ్?పై విమర్శలు గుప్పించారు. అయ్యప్ప ఆలయంలోని బంగారు తాపడాలకు నష్టం కలగడానికి కారణమైన వారిని ప్రజలు తొలగించడం ప్రారంభించారని, ఈ ఎన్నికల ఫలితాలు దాన్ని సూచిస్తున్నాయని అన్నారు. సీపీఐ(ఎం), ఎఫ్?డీఎఫ్?ల కంచుకోటలో కూడా యూడీఎఫ్ విజయాలు సాధించిందని ఆయన అన్నారు. అయితే అయ్యప్ప స్వామి బంగారం కేసులో బీజేపీ నీచమైన ఆట ఆడిందని ఆరోపించారు. సీపీఐ(ఎం) బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయాలు కేవలం తాత్కాలికమైనవని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు మాత్రమే కాంగ్రెస్?కు లభించాయని బీజేపీ నేత చంద్రశేఖర్?

# "గుట్టు".. అధిష్టానం ముందు.. "రట్టు".. అయితే..??

మొదటి పేజీ తరువాయి

**అన్నమయ్య జిల్లా ఇన్ఛార్జి న్యూస్**
**డిసెంబర్ 15 జనసముద్రం న్యూస్**




**?సామాజిక విశ్లేషణ:- రిపోర్టర్ ప్రత్యేక కథనం/-**

**?రాజకీయాల్లో, ఏ పార్టీలో ఉన్నా, అధికారం చెలాయిస్తున్నా, ప్రతిపక్షంలో ఉన్నా... ప్రజా ప్రతినిధులకు అత్యంత ముఖ్యమైంది నైతిక బాధ్యత మరియు ప్రజల విశ్వాసం... కానీ, ఇటీవల ఒక నియోజకవర్గంలో (పేరు గలిగిన ఊహాత్మక ప్రాంతం) ఒక ముఖ్య నాయకుడి చుట్టూ అల్లుకున్న అసాంఘిక కార్యకలాపాల గురించిన ఊహాగానాలు, వారు ఏ స్థానంలో ఉన్నా, రాజకీయ విలువలు ఎంత ముఖ్యమో తెలియజేస్తున్నాయి..!!**

**?తాజాగా, స్థానిక ప్రజాప్రతినిధి ఒకరిపై వస్తున్న అవాంఛనీయ సంబంధాలు మరియు అనుమానాస్పద వ్యవహారాల గురించిన గుసగుసలు రాజకీయ వర్గాల్లో స్థారాస్థాయికి చేరి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.... విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు, ఈ నాయకుడికి సంబంధించిన కొన్ని 'గోప్య రహస్యాలు' త్వరలోనే బహిరంగం కానున్నాయి...!!ఆ నాయకుడు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ వర్గాల్లో తీవ్ర కలవరం రేపుతోంది.**

**?అధికారం అడ్డం పెట్టుకుని... ప్రజాప్రతినిధి వైఖరిపై విమర్శలు**

**?సాధారణంగా ప్రజలు ఎన్నుకునే నాయకులు చట్టాన్ని పరిరక్షించాలి, కానీ ఈ నాయకుడి విషయంలో పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది..**

**?పరోక్ష ఆరోపణలు:- అధికారాన్ని రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకుని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి...**

**?అవాంఛనీయ జోక్యం:- కొందరు అసాంఘిక శక్తులకు తెరవెనుక మద్దతు ఇవ్వడం ద్వారా, నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి...**

?ఈ నాయకుడి " నైతిక పతనం" పై విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ, పార్టీలో అతని స్థానం అధికార పార్టీ లేదా ప్రతిపక్షంలోను ఉన్నప్పటి కారణంగా, బహిరంగంగా మాట్లాడేందుకు ఎవరూ సాహసించడం లేదు... ఈ ఆరోపణలకు సంబంధించిన 'గుట్టు' బయటపడి, ఆధారాలు ప్రజల్లోకి వస్తే, ఈ నాయకుడి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడటం ఖాయం అంటున్న రాజకీయ విశ్లేషకులు... అన్నీ తెలిసినా కూడా అధిష్టానం మౌనం వెనుక మర్మం ఏమిటో అంతుచిక్కడం లేదు.. త్వరలోనే ప్రజలే మోసపూరిత మాటలు చెప్పి గెలిచి న నాయకుడికి ప్రజలే సమాధానం చెబుతారు అంటున్న వీర అభిమానులు..!!

?ఏ పార్టీ అయినా తమ నాయకులు నైతికంగా ఉన్నప్పుడే ప్రజల మద్దతును పొందగలుగుతారు..! కానీ, ఈ నాయకుడి విషయంలో అధిష్టానం మౌనం వహించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆ నాయకుడు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. అతని శ్రేష్టలు వల్ల మొత్తం పార్టీ ప్రతిష్ట మసకబారుతుంది... అంటున్న కార్యకర్తలు..!!

?కలవరం:- నాయకుడిపై వస్తున్న ఆరోపణల్లో నిజం ఉందని, వాటిని ఎలా కప్పిపుచ్చాలనే దానిపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం నియోజకవర్గంలో చాప ఎక్కిందనిరుల పాకుతూ ఉంది.

?భయం:- ఒకవేళ 'గుట్టు రట్టు' అయితే, ఆ ప్రభావం కేవలం ఆ నాయకుడిపైనే కాకుండా, మొత్తం పార్టీ ప్రతిష్టపై, రాబోయే ఎన్నికల ఫలితాలపై పడుతుందనే భయం అధిష్టానాన్ని వెంటాడుతోంది...!! అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి ఆరోపణలు వస్తే పాలకపక్షానికి డ్యామేజ్ ఊహలకి అందని పెద్ద దెబ్బ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి ఆరోపణలు వస్తే ప్రజల విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఎక్కువ.

?గుట్టు రట్టు అయితే...? స్థానం ప్రశ్నార్థకమే...!!

?రాజకీయాల్లో, పదవులు శాశ్వతం కావు. ప్రజల విశ్వాసం మాత్రమే శాశ్వతం...!! ఏ పార్టీ అయినా, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన నాయకుడిని ఎక్కువ కాలం భరించలేదు..., (ప్రస్తుతానికి ప్రతిపక్షం)...??

?ఒకవేళ, ఆ నాయకుడి అసాంఘిక కార్యకలాపాల 'గుట్టు' ప్రజల ముందు 'రట్టు' అయితే, అతని రాజకీయ స్థానం ప్రశ్నార్థకమే అవుతుంది... ఇక్కడ అధికారం-ప్రతిపక్షం అనే భేదం లేదు. ప్రజా వ్యతిరేకత ఒక్కసారిగా పెల్లుబికితే, పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుని, అతన్ని పదవి నుంచి తప్పించాల్సిన పరిస్థితి వస్తుంది...?

?నాయకులు తమ పదవులను చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వాడుకోవడం, నైతిక విలువలను పక్కన పెట్టడం వంటివి చేస్తే, వారికి తుది తీర్పు చెప్పేది ప్రజలే... ఈ నాయకుడి విషయంలో ఆ 'రహస్యం' ఏ రూపంలో బయటపడుతుందో, దానికి అధిష్టానం ఎలా స్పందిస్తుందో అనే అంశాలపైనే ఆ పార్టీలో అతని స్థానం ఆధారపడి ఉంటుంది. అంటూ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు

**అప్పటివరకు వేచి చూద్దాం త్వరలో.. "రాసలీల గుట్టు రట్టు".. మీ ముందుకు నిజాలను తీసుకొస్తున్న మరికొన్ని విశేషాలతో మీ ముందుకు వస్తున్న జన సముద్రం న్యూస్..!**

# బీఆర్ఎస్‌లో పెరుగుతున్న అంతర్గత అగ్ని...

మొదటి పేజీ తరువాయి



పదవులు అనుభవించారని కవిత వ్యాఖ్యానించడం హైదరాబాద్ ఎమ్మెల్యేలకు అవమానంగా మారింది. ఇదే అంశాన్ని కేంద్రంగా చేసుకుని మాధవరం తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధనకు హైదరాబాద్ ఎమ్మెల్యేలు చేసిన కృషిని కించపరచడం సహించబోమని స్పష్టం చేశారు.కవిత రాజకీయ విమర్శలు క్రమంగా వ్యక్తిగత ఆరోపణలుగా మారడంతో మాటల యుద్ధం హద్దులు దాటుతోంది. హరీశ్‌రావుపై నిందలు వేసి పార్టీ నుంచి వెళ్లిపోయి, ఇప్పుడు రేవంత్ రెడ్డితో కలిసి కేటీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారన్న ఆరోపణలు బీఆర్ఎస్ నేతల నుంచి వినిపిస్తున్నాయి. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, పార్టీని బలహీనపరచే వ్యూహమని వారు భావిస్తున్నారు. తెలంగాణను దోచుకునే రాజకీయ అజెండాతోనే కవిత ముందుకు వెళ్తున్నారన్న ఆరోపణలు కూడా ఇదే క్రమంలో వచ్చాయి.మాధవరం వ్యాఖ్యల్లో వ్యక్తిగత ఆరోపణలు, గత ఘటనల ప్రస్తావన ఉండటం రాజకీయ సంస్కృతి మీద కూడా ప్రశ్నలు లేపుతోంది. బంగారు, బట్టల షాపుల దోపిడీ ఆరోపణలు, భర్తకు సంబంధించిన కబ్జాల చిట్టా వంటి వ్యాఖ్యలు రాజకీయ విమర్శల్ని వ్యక్తిగత స్థాయికి తీసుకెళ్లాయి. అయినప్పటికీ బీఆర్ఎస్ శిబిరం ఈ దాడిని తప్పనిసరి రాజకీయ రక్షణగా చూస్తోంది. పార్టీపై, ఎమ్మెల్యేలపై బహిరంగంగా విమర్శలు చేస్తే అదే స్థాయిలో సమాధానం ఇస్తామని నేతలు స్పష్టం చేస్తున్నారు.కవిత చుట్టూ నడుస్తున్న రాజకీయాలు బీఆర్ఎస్‌లో అంతర్గత అసంతృప్తిని బయటకు తీసుకొస్తున్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఒకవైపు పార్టీ క్రమశిక్షణ, కేసీఆర్ నాయకత్వం అనే అంశాలు%ొా% మరోవైపు వ్యక్తిగత అసంతృప్తులు, రాజకీయ భవిష్యత్ ఆలోచనలు ఢీకొంటున్నాయి. ఈ ఘర్షణ బహిరంగ యుద్ధంగా మారడంతో బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందన్న ఆందోళన కూడా కొందరు నేతల్లో కనిపిస్తోంది. మొత్తానికి కవిత వర్సెస్ బీఆర్ఎస్ రాజకీయ సమరం ఇక వ్యక్తిగత విమర్శల్ని దాటి, పార్టీ భవిష్యత్, నాయకత్వ విశ్వసనీయత, ఉద్యమ వారసత్వం వంటి కీలక అంశాల చుట్టూ తిరుగుతోంది. ఈ మాటల యుద్ధం ఎటు దారి తీస్తుందో, బీఆర్ఎస్ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనన్నది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర అంశంగా మారింది

# కుమారి నాదెండ్ల .చాముండేశ్వరి దేవి జ్ఞాపకార్థం అద్భుత అన్నదానం




**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 14**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలం చిన్నఓరంపాడు గ్రామపంచాయతీ అయ్యల రాజు పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గౌరవనీయులు నాదెండ్ల శంకరయ్య, ఎస్. ఆర్. ఐ, ఉద్యోగులు నాదెండ్ల. చంద్రమ్మ దంపతుల ముద్దుల కుమార్తె ఏకైక కుమార్తె కుమారి నాదెండ్ల. చాముండేశ్వరి దేవి, 21వ వర్ధంతి సందర్భంగా పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 14.12.2025 ఆదివారం రోజున ప్రత్యేకమైన అద్భుతమైన అన్నదానం ఏర్పాటు చేసి ఎంతోమంది చిన్నారులకు బాల బాలికలకు దివ్యాంగులకు వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు మరియు ఆ దారిన వెళ్లే బాటసారులకు ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్న నాదెండ్ల చంద్రమ్మ ఎన్ ఆర్ ఐ అద్భుత అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చిన నాదెండ్ల చంద్రమ్మ మరో అద్భుత గొప్ప వరం ప్రకటించారు రాబోయే జనవరి నూతన సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా వృద్ధులకు వృద్ధ మహిళలకు దివ్యాంగులకు బాల బాలికలకు నూతన వస్త్రాలను సంక్రాంతి సందర్భంగా అందించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు అలాగే గత 2024 సంవత్సరంలో కుమారి నాదెండ్ల చాముండేశ్వరి దేవి 20వ వర్ధంతి సందర్భంగా జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపాన ప్రభుత్వ కెనరా బ్యాంక్ పక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం లో నాదెండ్ల. చాముండేశ్వరి దేవి టైలరింగ్ సెంటర్ ప్రారంభించి ఎంతోమంది పేద మహిళలకు ఉచితంగా టైలరింగ్ కుట్టు మిషన్లను అందించి మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారు

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టినరోజులకు మరియు పెళ్లి రోజులకు మరియు పెద్దల జ్ఞాపకార్థాలకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించుటకు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం భగవద్గీత బోధకులు చల్ల .విజయ భారతి రెడ్డి, జీవనజ్యోతి ఆనంద నిలయం వృద్ధుల ఆరోగ్య పరిశీలనా పరిరక్షకులు చల్లా లక్ష్మీకర్ రెడ్డి మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వ్యవస్థాపకులు చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా పత్రికా రంగానికి తెలిపారు.

9703105755,9030068619,7382868619, 9440883354.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమీ ప్రభుత్వ లక్ష్యం డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14**

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ డిసిసి బ్యాంకు డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు

ఆదివారం పాలెం గొల్లపల్లి పంచాయతీ లో చిన్నపోతుల పల్లె ,ఎగువ పల్లె , నడింపల్లి, గ్రామాలలో టిడిపి పార్టీ బలోపేత కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సంక్షేమ పథకాలు కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం చేయడమే లక్ష్యమని అన్నారు గ్రామ స్థాయిలో ఇంటింటికి కార్యక్రమం నిర్వహించి సమస్యలు తెలుసుకుని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కారానికి తన వంతుకృషి చేస్తాని అన్నారు.

అనంతరం చిన్న పోతులపల్లి డ్యాంకు జల హారతి కార్యక్రమం నిర్వహించారు అడుగడుగునా పోలురెడ్డి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పాలెం గొల్లపల్లి ప్రజలు పలికారు

ఈ కార్యక్రమంలో రామచంద్ర నాయుడు,,డామ్ చైర్మన్ శివగోపాల్ నాయుడు,శివమల్లి నాయుడు,మహేష్ నాయుడు,రవీంద్ర నాయుడు,డీలర్ ఆంజనేయులు నాయుడు, మాచినేని చలపతి నాయుడు, పెయ్యాల ఆంజనేయుల నాయుడు, మల్లి నాయుడు, పేయల చలపతి నాయుడు,నంద్యాల చలపతి నాయుడు, నారే చంద్ర బాబు నాయుడు,రఘుపతి నాయుడు, నంద్యాల రమణయ్య, ఓబులేష్, ఈశ్వరయ్య,వెంకటస్వామి, శ్రీనివాసులు,రాజు, నియోజకవర్గ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రామ రాజు,బాబు స్టూడియో విజయ్ భాస్కర్,పటాన్ సాదుల్లా,మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి,దండే శ్రీనివాసులు, చిర్ల సుధాకర్ యాదవ్,రామకృష్ణ,రవి ఆచారి,గోర ముక్తార్ అహ్మద్, నసరుద్దీన్, పచ్చిపాల ధర్మా రెడ్డి, వై స్ వెంకటరమణ గురుమూర్తి,మాజీ డీలర్లు వెంకటేష్ రామయ్య,పవన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# బడుగు అన్నయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14**

ఆదివారం రోజు మధ్యాహ్నం మండలంలోని కస్తూరిరాజుగారిపల్లె గ్రామంలో గల బడుగు అన్నయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించిన రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ...

ఈకార్యక్రమంలో బడుగు వాసు, సిద్ధక వెంకటరామిరెడ్డి, పాపయ్య మండల మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఆదరించండి అభివృద్ధి చేస్తా,, మద్దికల్ సర్పంచ్ అభ్యర్థి పోతెం సమ్మయ్య,,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 14:**

మద్దికల్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ తరపున మద్దికల్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతెం సమ్మయ్య అన్నారు, ఆదివారం రోజున గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు, సర్పంచ్ అభ్యర్థి పోతం సమ్మయ్య మాట్లాడుతూ ప్రజలు తనకు ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికలలో( బ్యాట్) గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు
- సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లెబోయిన వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు ఆత్మకూరు సీతారామరాజు, కోసూరు అక్కయ్య కి ఘనంగా నివాళి

**జనసముద్రంన్యూస్, డిసెంబర్ 14**

పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని లెనిన్ నగర్ సిపిఐ ఆఫీస్ వద్ద సిపిఐ శత వార్షికోత్సవ సందర్భంగా జెండాని సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు ఆదివారం జెండాను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 1925 డిసెంబర్ 26న స్థాపించి, డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుంటుందని, ఈ 100 సంవత్సరాల కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, ఎన్నెన్నో ప్రజా సమస్యలు పరిష్కారం చేసినటువంటి, చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అని అన్నారు. భూమికోసం భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం, దున్నేవానికి భూమి కావాలని పోరాటాలు కొనసాగించిన పార్టీ సిపిఐ పార్టీ అని తెలంగాణ సాయుధ పోరాటం కేరళలో రైతాంగ పోరాటం నడిపినట్టి పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు






మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో అనేక భూ పోరాటాలు చేసి అనేక కాలనీల నిర్మాణాలు చేసినటువంటి పార్టీ సీపీఐ అని, లెనిన్ నగర్ లో మాజీ కౌన్సిలర్ మల్లె పోయిన వెంకటేశ్వర్లు, ఆత్మకూరు సీతారామరాజు, కోసూరు అక్కయ్య ఇంకా అనేకమంది లెనిన్ నగర్ అభివృద్ధికి కృషి చేశారని, వీరి ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు, రోడ్లు నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత సిపిఐ పార్టీ కి దక్కుతుందని అన్నారు. నాగార్జునసాగర్ కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిందని, రైతాంగ, కార్మిక, కర్షక మహిళా విద్యార్థి యువజన సంఘం ఏర్పాటు చేసి వాళ్ళ హక్కుల కోసం నిలబడినటువంటి పార్టీ సిపిఐ అన్నారు డిసెంబర్ 22 నర్సరావుపేట నియోజకవర్గ శతవార్షికోత్సవ సభ జరుగుతుందని, ఈ సభలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారు, కావున యావన్మంది పార్టీ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే చిన్న జాను సైదా, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఆత్మకూరు మదన్మోహన్ రాజు, రమేష్, మహేంద్ర వర్మ, ఆదిత్య ఉదయ్ , చిట్యాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుటిల రాజకీయాలు చేస్తున్న వైసీపీ నేతలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,డిసెంబర్14 :**

సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ఆ మండల పరిధిలోని మాధవనం వన్ గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలుపుతూ ఆదివారం ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మామిళ్ళ ఈశ్వరయ్య, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కోమరా వెంకట నరసయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రిలేనిరాహార దీక్షలకు, జిల్లా కేంద్రం ఏర్పాటు విషయంగా జేఏసీ ఏర్పాటు చేసుకుని నడుస్తున్న శిబిరాల్లో వైయస్సార్ పార్టీ నాయకులు జొరబడి ప్రశాంతంగా జరుగుతున్న దీక్షలలో కుట్టిల రాజకీయాలు చే యాలని చూస్తున్నారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు, రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి ని ధిక్కరించే ధైర్యం లేని కొందరు ఆ పార్టీ అధికారము లో వున్న నాయకులు అప్పుడు మిన్నకుండిపోవడంతో రాజంపేట కాకుండా జిల్లా కేంద్రం రాయచోటికి తరలి వెళ్లడం జరిగింది. ఆనాడు మిన్నకుండిన నాయకులు నేడు జరుగుతున్న శాంతియుత నిరాహార దీక్షలలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొనడం హాస్యాస్పదం గా వుంది. జగన్ రెడ్డి ప్రభుత్వహయంలో అధికారంలో ఉన్న నాయకులు నామమాత్రపు వ్యతిరేకత తెలుపకుండా పోవడంతో నేడు ఈ దుస్థితి దాపురించిందన్నారు. ఆరోజు రాజంపేట జిల్లా కేంద్రంగా ఉండాలి అని డిమాండ్ చేయనీ నాయకులు నేడు ఎలా రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని నిరాహార దీక్షలలో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు. విజ్ఞతతో జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు వైయస్సార్ పార్టీ నాయకుల





చర్యలను గమనించి శాంతియుతంగా ఈ సమస్యను పార్టీ ద్వారా పరిష్కరించుకోవాల్సి ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండలాధ్యక్షుడు మోహన్ రెడ్డి, సింగల్ బి అధ్యక్షుడు దశరథ రామనాయుడు, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ భాషా , శిబిరం నిర్వాహకులు సీనియర్ నాయకుడు చలపతి చంద్ర శ్రీకాంత్ గంజి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలి -ఎమ్మెల్యే ఆకే పాటి అమర్నాథరెడ్డి

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14**

ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుకల జేఏసీ ఆధ్వర్యంలోగత తొమ్మిది రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలను ఆదివారం ఎమ్మెల్యే సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత పార్లమెంట్ నియోజకవర్గాలను వైసీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాలుగా ప్రకటించింది అన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి కడప జిల్లాను కడప అన్నమయ్య జిల్లాలుగా విభజించిందన్నారు. ప్రజల



సౌలభ్యం కోసం ఒంటిమిట్ట సిద్ధవటం మనలాలను కడప జిల్లాలో కొనసాగించామన్నారు. కూటమి ప్రభుత్వం ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను రాయచోటి జిల్లాలో కలపడంతో తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటారన్నారు. ఇప్పటికైనా ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

వైసిపి ఆధ్వర్యంలో ఆదివారంనిరాహార దీక్షలో చిన్న సుబ్బరాయుడు నారాయణ రామ సుబ్బారెడ్డి మేరువ నాగ మురళి కత్తి చిన్న నరసింహులు రామచంద్ర పిచ్చయ్య దేవదానం ఎర్రయ్య నాయుడు రాజశేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆకే పాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, టక్కోలు శివారెడ్డి, మెరువ శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుమూర్తి జన్మదిన వేడుకలు.

- మెగా వైద్య శిబిరంలో 1000మంది హాజరు..
- 142 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ..
- 153 మంది రక్తదాన దాతలు
- 50 మందికి కంటి ఆపరేషన్ కి గుర్తింపు





**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి ప్రతినిధి.14.**

పామర్రు నియోజకవర్గ తోట్లవల్లూరు మండలం తోటవల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ & డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ మరియు రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి , స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా వారి సంయుక్త ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వైద్య సేవా విభాగాలను రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. సభాధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు,సంపాదకులు అయిన తటుకూరి రమణ వహించారు.ఈ వైద్య శిబిరంలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాజీ యమ్ ఎల్ సి బాబు రాజేంద్ర ప్రసాద్, స్థానిక మండల పార్టీ నాయకులు వీ రపనేని శివరామ్ , పారిశ్రామిక వేత్త నూకలసాంబశివరావు ముఖ్యులు గా హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరంలో 153 మంది ప్రాణ దాతలు రక్త దానం చేశారు.142 మందికి ఉంచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 50 మందికి కంటి ఆపరేషన్ అవసరత గుర్తించారు.వైద్య శిబిరంలో





కామినేని ఆసుపత్రి, డా శ్రీకాంత్ డయాబెటీస్ వారు మరియు చర్మ వ్యాధుల చికిత్స, నరాల సమస్యలకు సంబంధిత ఆసుపత్రి బృందం 16 విభాగాల్లో వైద్య సేవలు అందించారు.1000మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యల పై వైద్య సేవలు అందుకున్నారు. అధికార పార్టీ నేతలు అయిన కొనకళ్ళ బుల్లయ్య పలువురు కీలక నేతలు గురుమూర్తి ని శా ల్వాలతో సత్కరించారు. వైద్య శిబిరంలో తోట్లవల్లూరు జెడ్ పీ పాఠశాల యన్ సి సి విద్యార్థులు వాలంటరీ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర రావు, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, గౌడ కార్పొరేషన్ డైరక్టర్ భాస్కర్ గౌడ్, శౌంఠి శివరామ్ ప్రసాద్ , రజక కార్పొరేషన్ డైరక్టర్ వల్లూరు మధు సూధన రావు, అగ్రికుల కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపి చం ద్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ బాలాజీ, ప్రతిభ సివిల్స్ అకాడమీ చైర్మన్ జంపన సుధాకర్ , బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్ , ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్ , పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ కుమారుడు వెంకట్ రామ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రిశ్వరరావు మనవడు సాయి శోభన్ వల్లూరు కిరణ్, పెద్దఎత్తున అభిమానులు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దేముల్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల అలక

పెద్దేముల్ లో గత గురువారం రోజు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించిన విషయం అందరికి తెలిసిందే అయితే ఉపసర్పంచ్ ఎన్నికలలో మండలానికి చెందిన కిలక నాయకుడు తన ఏకపక్ష నిర్ణయాలతో తన అనుచర వర్గానికి చెందిన సభ్యుడికి ఉపసర్పంచ్ పదవిని కట్టబెట్టాడు.ఇతర సీనియర్ నాయకుల సలహాలు,సుచనలు తీసుకోకుండానే ఉపసర్పంచ్ పదవీని కట్టబెట్టడం పట్ల బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అలక వహించారు.ఒకే కుటుంబానికి చెందిన వారికి పదవులు కట్టబెట్టడం పట్ల సీనియర్ నాయకులు అసంతృప్తి వ్యకెం చేసారు.బీసీ సామాజిక వర్గానికి కాని,ఎస్సీ సామాజిక వర్గానికి కానీ,ఎస్టీ సామాజిక వర్గానికి కానీ ఉపసర్పంచ్ పదవీని కట్టబెట్టకుండా ఏక పక్ష నిర్ణయంతో ఒంటెద్దు పోకడలతో మండలానికి చెందిన కిలక నాయకుడు ఒకే కుటుంబానికీ చెందిన వారికీ పదవులని కట్టబెట్టడం పట్ల అసహనం వ్యక్తం చేసారు.సర్పంచ్ ఎన్నికల్లో అందరం సమిష్టిగా కలిసి కృషి చేసి అభ్యర్థిని గెలిపించుకున్నామని,కాని అందుకు విరుద్దంగా ఒంటెద్దు పోకడలతో ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని వాపోయారు.విజయోత్సవాలకు కుడా దూరంగా ఉన్నామని తేలిపారు.అలాగే నిన్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి కూడా హాజరుకాలేదని తేలిపారు.

## ఆరెపల్లి అభివృద్ధి ఏకైక లక్ష్యం,,
## ఆరేపల్లి సర్పంచ్ అభ్యర్థిని జిమ్మిడి శ్రీలత-సుధాకర్,,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 14:**
మంచిర్యాల జిల్లా లో ఆరేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచడమే తమ లక్ష్యం అని ఆరెపల్లి గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న జిమ్మిడి శ్రీలత-సుధాకర్ అన్నారు, సర్పంచ్ అభ్యర్థిని జిమ్మిడి శ్రీలత-సుధాకర్ మాట్లాడుతూ ఆరేపల్లి గ్రామం ఇంకా అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని, గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలను గ్రామంలోని ప్రజలకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని, గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి తమ శాయశక్తుల కృషి చేస్తామని, ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికలలో ఫుట్ బాల్ గుర్తు సీరియల్ నెంబర్ (4) పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రజలను అభ్యర్థించారు

## అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి,,
## ఎల్కేశ్వరం సర్పంచ్ అభ్యర్థి పర్తి రెడ్డి సువర్ణ-మహేశ్వర్ రెడ్డి,,



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 14:**
ఎల్కేశ్వరం గ్రామ ప్రజలు సర్పంచ్ ఎన్నికలలో ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ గా పోటీ చేస్తున్న పర్తిరెడ్డి సువర్ణ-మహేశ్వర్ రెడ్డి అన్నారు, ఆదివారం రోజున ఎల్బీ పేటలో ఇంటింటా
ప్రచారం నిర్వహించారు, సర్పంచ్ అభ్యర్థిని పర్తిరెడ్డి సువర్ణ-మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 19 95 సంవత్సరం నుండి ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్నానని, ఉమ్మడి మద్దికల్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుండి అనేక ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడం జరిగిందని, ప్రధాన ప్రధానంగా ఎల్కేశ్వరం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి తన శక్తి మేర పనిచేస్తానని గ్రామంలో ఆంజనేయ ఆలయానికి ప్రజల మద్దతుతో ముందుకు వెళ్తానని, గ్రామంలోని అన్ని వీధులలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తామని, ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికలలో ( బ్యాట్) గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని ప్రజలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో ఎల్కేశ్వరం మాజీ సర్పంచ్ కొడిపే సమ్మయ్య, చిప్ప పురుషోత్తం, కండే నరేష్, సూరం సమ్మిరెడ్డి పాల్గొన్నారు

## కంభం రైల్వే ట్రాక్‌పై యువకుడి మృతి.. విషాద ఘటన



**కంభం డిసెంబర్ 14 (జన సముద్రం న్యూస్)**
ప్రకాశం జిల్లా కంభం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఓ యువకుడు మృతిచెందిన ఘటన శనివారం కలకలం రేపింది. రైల్వే ట్రాక్‌పై నిద్రిస్తున్న సమయంలో రైలు ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.
సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు సుమారు 24 ఏళ్ల వయస్సు కలవాడిగా గుర్తించగా, వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేశారు.
అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## ఘనంగా ఫ్రెండ్స్ & ఫ్యామిలీ క్రీస్మస్ వేడుకలు




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:14**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం ఎస్సీ పేటలో ఫ్రెండ్స్ & ఫ్యామిలీ క్రీస్మస్ మెంబెర్స్ ఆధ్వర్యంలో క్రీస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు, క్రీస్మస్ ట్రీ, శాంతాక్లాస్, ఏసు క్రీస్తు జననాన్ని ప్రతిబింబించే పశువుల పాక ఆకట్టుకున్నాయి. క్రీస్మస్ డాన్స్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయగా, డాక్టర్ రెవరెండ్ ఎం. ఆశీర్వాదం గారు క్రీస్మస్ సందేశం అందించారు. రెవరెండ్ విజయకుమార్, పాస్టర్ అగస్టీన్, పాస్టర్ ప్రసాద్, సబితా జాన్ గారు క్రీస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.
కార్యక్రమాన్ని నిర్వహించిన 14 మంది ఫ్రెండ్స్ పాడిన ప్రత్యేక సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఐదు రొట్టెలు-రెండు చేపల అల్పాహారంతో కనుల విందుగా వేడుకలు సాగాయి.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ మెంబెర్స్ డోకుబుర్ర రవికుమార్, బుంగ వెంకటేష్, చాపల సతీష్ కుమార్, ఉండ్రాసపు గంగరాజు, డోకుబుర్ర బాబురావు, డోకుబుర్ర వీర్రాజు, ఉండ్రాసపు అనిల్, కిరాల వరప్రసాద్, నేదూరి చంటి, గండ్రాల మణికుమార్, డోకుబుర్ర రాజుకుమార్, డోకుబుర్ర సునీల్, డోకుబుర్ర నిహల్ తేజ, కుమార్ రాజా లను పాస్టర్లు అభినందించారు. అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత ఎన్నికల ప్రక్రియ,
## మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,






**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్, డిసెంబర్ 14, 2025:**
2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత ఎన్నికల ప్రక్రియ మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నెన్నెల మండలం మైలారం, గుండ్ల సోమవారం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, చిత్తాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.
ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 2వ విడతలో భాగంగా జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల,కాసిపేట,తాండూర్,వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగాఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. 2వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 1 లక్షా 37 వేల 382 మంది ఓటర్లు ఉండగా 1 లక్ష 8వేల 808 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో 79.2 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.
ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మానందపురం తండాలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం





**జనసముద్రం న్యూస్ , పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 14.**
ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన బ్రహ్మాండపురం తండాలో నిర్వహిస్తున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం విజయవంతంగా, ఉత్సాహంగా కొనసాగుతోంది. శిబిరం ప్రారంభమైన నాటినుంచి ఐదు రోజులుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాభివృద్ధి, సామాజిక చైతన్యం లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.
ఈ శిబిరం నిర్వహణను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్డాక్టర్షేక్ మొహమ్మద్ భాష సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళుతున్నారు. ఆయన నాయకత్వంలో వాలంటీర్లు క్రమశిక్షణతో,
సేవాభావంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.
శిబిరంలో భాగంగా గ్రామంలోని డ్రైనేజీల శుభ్రపరిచే కార్యక్రమం, పిచ్చి మొక్కల తొలగింపు, ప్రాంతాల పరిశుభ్రత, సేవాలాల్ గుడి పరిసరాల శుభ్రత, గ్రామ సర్వే నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టారు.
ఈ కార్యక్రమాల ద్వారా గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతోంది.
సాయంత్రం పూట నిర్వహించిన వినోద-అవగాహన కార్యక్రమాల్లోఎన్ఎస్ఎస్వాలంటీర్లు మూఢనమ్మకాల నిర్మూలనమరియు బాల్య వివాహాల దుష్పరిణామాలు అనే అంశాలపై ప్రభావవంతమైన స్కిట్స్ ప్రదర్శించారు. ఈ స్కిట్స్ ద్వారా శాస్త్రీయ దృక్పథం, విద్య ప్రాముఖ్యత, చట్టపరమైన నిబంధనలపై గ్రామస్తులకు స్పష్టమైన సందేశం అందింది. ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో ప్రతిభను వెలికి తీయడానికి వివిధ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ పోటీల ద్వారా వాలంటీర్లలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, పోటీ భావన పెరిగి, శిబిరానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి.
ప్రతిరోజు సాయంత్రం గ్రామస్తులతో కలిసి వివిధ రకాల ఆటల పోటీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటూ, గ్రామస్తులు-వాలంటీర్ల మధ్య మంచి ఐక్యత, స్నేహభావం మరియు పరస్పర అనుబంధం ఏర్పడుతోంది. ఈ కార్యక్రమాలు శిబిరానికి మరింత ఉత్సాహాన్ని చేకూర్చుతున్నాయి.
అదేవిధంగా, సంస్కృతిక కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తూ గ్రామస్తులను ఆకట్టుకున్నారు. పాటలు, నృత్యాలు, నాటికలు వంటి కార్యక్రమాల ద్వారా శిబిరం పండుగ వాతావరణంలో కొనసాగుతూ, గ్రామంలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తోంది.
ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ, వాలంటీర్లలో సేవాభావం, సామాజిక బాధ్యతను మరింత బలపరుస్తోందని గ్రామస్తులు మరియు నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## ఆ బండి వస్తే నో చెకింగ్..!!ఈ బండ్లు వస్తే పైసా వసూల్..!!

**- చలానా వద్దని రూ 30 వేలు - చెక్పోస్ట్ దగ్గర రూ 7వందలు..!! సరుకు చేరేటప్పటికీ సంచి కాళీ..!!**
**- కలప వ్యాపారుల దగ్గర ముక్కుపిండి వసూలు చేస్తున్న అటవీ శాఖ అధికారుల తీరు..!**




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 15 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గంలో అక్రమాలు అరికట్టి అక్రమ కలపను,అటవీ సంపదను కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు తీరు ప్రభుత్వ నిబంధనలకు, నియమాలకు చట్ట విరుద్ధంగానే ఉన్నట్లు తెలుస్తుంది. అధికంగా కలప అటవీ సంపద ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రాంతంలో అటవీ శాఖ అధికారుల అవినీతి అక్రమ లీలలు ఏళ్ల తరబడి హద్దు మీరి కొనసాగుతున్న వాటిని అరికట్టాల్సిన ఆ శాఖ పై స్థాయి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చూస్తుంటే, ఈ ప్రాంతం అటవీశాఖ అధికారుల నుంచి నెలనెల మామూళ్ళు అధిక మొత్తంలోనే అందుతున్నట్లు తెలుస్తుంది..? అక్రమ ఆదాయాలకు అలవాటు పడిన కోడూరు అటవీ శాఖ అధికారుల వైనాన్ని మార్చేందుకు, కలపను అరికట్టేందుకు పై స్థాయి అధికారుల పనితీరు ఏమాత్రం పనిచేయునట్లే తెలుస్తుంది.. దీన్ని బట్టి చూస్తే అక్రమ ఆదాయాలకి అటవీశాఖ అధికారులు కింద నుంచి పై స్థాయి వరకు బాగా అలవాటు పడ్డట్లు రైల్వే కోడూరు నియోజకవర్గం లో ప్రతిరోజు తరలివెలుతున్న అక్రమ కలప రవాణాలే చెబుతున్నాయి... వీరికి ఎలాంటి రుసుము లేకుండా ప్రభుత్వ చలానాల రసీదులు లేకుండా నెలకు రూ 30 వేలు చొప్పున ఒక్కో వ్యాపారి నుంచి అటవీశాఖ ప్రధాన అధికారికి అందుతున్నట్లే తెలుస్తుంది..!! వీరు ఇలా ఉంటే చెక్పోస్టుల వద్ద కూడా చిన్న వాహనాలకు రూ 7 వందలు పెద్ద వాహనాలకు రూ రెండు వేల రెండు వందలు(2200/-) చొప్పునతీసుకొంటున్నట్లు తెలుస్తుంది.ప్రతిరోజు చెక్పోస్టుల వద్ద అయితే ఎన్ని ట్రిప్పులు చిన్న వాహనాలు పెద్ద వాహనాలు తిరిగినా అదే మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. నెలకు ఓసారి ఒక్కో వ్యాపారి పెద్ద వాహనానికి రూ 30, వేలు చొప్పున, చిన్న వాహనానికి రూ 4 వేల ఐదు వందలు చొప్పున నెలవారి మామూళ్ల అధికారికి ముందే చెల్లించాల్సి ఉంటుందని వ్యాపారులు రవాణా చేసే డ్రైవర్లు చెప్పుకొస్తున్నారు. ఒక్కో వ్యాపారి నెలకు 20 లోడ్లు తోలినా... ఒక్క లోడు కూడా తోలకపోయినా.. నెల నెల 30 వేలు మాత్రం నెల మొదటి వారంలోనే అధికారి వద్ద కు వెళ్లి సమర్పించుకోవాల్సిందే...!! ఈ విధమైన వ్యాపారుల లిస్టు కూడా నియోజకవర్గంలో సుమారు 50 నుంచి 70 మంది వరకు ఉన్నట్లు తెలుస్తుంది. వీరితోపాటు కోత మిషన్లు పెట్టుకున్న వ్యాపారులు లైసెన్సులు ఉన్నా లేకపోయినా అక్రమ కలపను కోసేందుకు అటవీశాఖ అధికారులు అడ్డంకి చేయకుండా ఉండేందుకు ఒక్కో మిల్లు నుంచి వారు చేసే బిజినెస్ ను బట్టి రూ.30 నుంచి రూ. 50 వేల వరకు మరీ పెద్ద కోత మిషన్లు అయితే రూ. 50 నుంచి రూ.70వేల వరకు ప్రతి నెల అటవీశాఖ అధికారులకు ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా అక్రమ ఆదాయాలు అటవీశాఖ అధికారులు తీసుకోవడం వలనే కోత మిషన్ల యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులు, వాగులు వంకలైన ప్రభుత్వ భూముల్లో కూడా అనుమతులు లేని కోత మిషన్లు ఏర్పాటు చేసుకుని అక్రమ కలపను అడ్డంగా కోసి అటవీ శాఖ అధికారులను అడ్డుపెట్టుకుని అధికంగా సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది..! ఈ విషయమై బాల్పల్లి చెక్పోస్ట్ వద్ద ఉన్న అటవీశాఖ అధికారులను వివరణ కోరగా ప్రతి బండికి చిన్న పెద్ద తేడాతో రేటు నిర్ణయించి వసూలు చేసి సాయంత్రానికి ఏ రోజు వసూళ్లు ఆ రోజు కోడూరు అటవీశాఖ పెద్ద అధికారికి అందించాలని, ఇందులో మాకు ఒక్క రూపాయి కూడా దక్కదని, అపనిందలు మాత్రం మా పైనే మోపుతారని, ఇవన్నీ పై స్థాయి పెద్దసార్లకు తెలిసినప్పటికీ కోడూరులో ఉన్న పెద్ద సార్ల పట్ల చర్యలు తీసుకోకుండా రాత్రింబవళ్లు నిద్రాహారాలు లేకుండా కుక్కలా... కాపలా కాసి, కలప రవాణా చేసే వ్యాపారుల తోను, వాహనాలు తోలే డ్రైవర్లతోనూ, నానా తిట్లు తిని వారి నుంచి అక్రమ సొమ్మును అన్యాయంగా వసూళ్లు చేసి కోడూరులో పెద్దసారకు ముట్ట చెపితే, అపనిందులు వచ్చేసరికి కుక్కలా కాపలా కాసే వసూళ్లు చేసి ఇచ్చిన కిందిస్థాయి సిబ్బందిపైనే చర్యలు తీసుకుంటారని వారి ఆవేదన కూడా వ్యక్తపరిచారు...

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
సోమవారం ,డిసెంబర్,15.2025


## శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు, జిల్లా న్యాయమూర్తులు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:14**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, జిల్లా న్యాయమూర్తి సునీత బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవస్థానాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా ఆలయంలోని విఘ్నేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు.
గౌరవ న్యాయమూర్తులకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి అకెళ్ల భాస్కర్, ఆలయ చైర్మన్ సాయిబాబా రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా స్వామివారి చిత్రపటాలు ఇచ్చి,గౌరవ అతిథులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హోంగార్డు పిచ్చయ్య మృతి పట్ల సానుభూతిని తెలియజేసిన బత్తుల ఏడుకొండలు







**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం, డిసెంబర్ 14**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో మండల కేంద్రమైన వెల్దుర్తి పోలీస్ స్టేషన్ నందు హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బోదిలవీడు వాస్తవ్యుడు పిచ్చయ్య అకాల మరణానికి చింతిస్తూ, వారి కుటుంబ సభ్యులకు పట్లవీడు టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల కొండలు (బీసీకొండలు)తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల మండలం, డిసెంబర్ 14**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, మండలం లోని కంభంపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి జరిగిన భూమి పూజా కార్యక్రమం లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.
గ్రామంలో 15లక్షల నిధులతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం మరో 30లక్షల రూపాయలతో నూతన నిర్మించే సీసీ రోడ్డు కి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కారుమంచి శివయ్య, బెల్లంకొండ కృష్ణ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హోంగార్డు పిచ్చయ్య మృతి పట్ల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పల్నాడు శ్రీను







**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం, డిసెంబర్ 14**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బోదిలవీడు గ్రామానికి చెందిన పిచ్చయ్య అకాల మరణం పట్ల చింతిస్తూ, వారి కుటుంబ సభ్యులకు వరికెపూడిశెల జలసాధన సమితి సభ్యులు పల్నాడు శ్రీను తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జి వి ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.. కేరళ మాజీ డిజిపి విజయానంద్..






**జనసముద్రంన్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 14**

చింతలపూడి మండలం శివాపురం గ్రామంలో P4 కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మణిపాల్ హాస్పిటల్ వారి సహకారంతో జి వి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం.....
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా గ్రామ ప్రజలకు, డాక్టర్ వృత్తిలో రోగులకు తనయుడు... తండ్రి కొడుకులు చేస్తున్న సేవలు అభినందనీయమని కేరళ మాజీ డీజీపీ పి. విజయానంద్ అన్నారు...
శివాపురం గ్రామస్తుడు ఏలూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు, తెదేపా సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర రావు, వారి తనయుడు మణిపాల్ ఆసుపత్రి ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ గుత్తా లోకేష్ సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు....
కనీ వినీ ఎరగని రీతిలో గ్రామీణ ప్రాంతాల్లో జీవీఆర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, మణిపాల్ ఆసుపత్రి వైద్య నిపుణులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు...
జీవీఆర్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు...
కార్యక్రమంలో కేరళ మాజీ డీజీపీ పీ. విజయానంద్, ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ డీజీఎం రమేష్, రిటైర్ మేనేజర్ నాగేశ్వరరావు, చింతలపూడి మండల రూరల్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతం విష్ణు, టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు, రాఘవాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు మాటూరి వెంకట్రామయ్య, సీనియర్ నాయకులు చిట్లూరి ధర్మరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అప్పన్న దొర, ఆదిజగన్ నాయకులు , డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ భర్త నాగన్న దశదిన కర్మకాండలో శ్రద్ధాంజలి ఘటించిన శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14**

లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామం వంకగడ్డ రాచపల్లె లోమాజీ సర్పంచ్ లక్ష్మమ్మ భర్త నాగన్న దశదిన ఖర్మఖాండ సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటం వద్ద వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కో ఆప్షన్ సయ్యద్ అమీర్, మాజీ సర్పంచ్ సుబ్బరాజు,గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ వెంకట నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బలభద్రపురంలో భక్తి-సంస్కృతి-ఐక్యతకు ప్రతీకగా హిందూ సమ్మేళనం
## సనాతన ధర్మ పరిరక్షణకు పిలుపు - అంగరంగ వైభవంగా ముగిసిన సభ



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:14**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శనివారం నాడు నిర్వహించిన హిందూ సమ్మేళనం భక్తి, సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా అంగరంగ వైభవంగా సాగింది.సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ సభ గ్రామ ప్రజల్లో ధార్మిక చైతన్యాన్ని మరింత పెంపొందించింది.
ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ రవిచంద్ర చైతన్యదాసు ప్రభుజి (ఇస్కాన్ దొంతమూరు జనరల్ మేనేజర్), ముఖ్య వక్తగా చేబోలు రవిశంకర్ (ఆర్ఎస్ఎస్ కాకినాడ జిల్లా బౌద్ధ ప్రముఖ్) హాజరయ్యారు.ముఖ్య అతిథిగా ఆర్.వి.జి. పట్నాయక్ (అడ్వకేట్),అతిథిగాకొవ్వూరి సత్యవతి పాల్గొన్నారు.
కార్యక్రమానికి అధ్యక్షులుగా నల్లమిల్లి వెంకట రామారెడ్డి (రంపచోడవరం), ఉపాధ్యక్షులుగా పెంచేటినాగరాజు, కార్యదర్శిగా నల్లమిల్లి వెంకటరెడ్డి, కోశాధికారి గాదాసరిభవాని శంకర్వ్యవహరించారు.
సంప్రదాయ నృత్యాలైన కోలాటం,భక్తి గీతాలాపనలు, భగవద్గీత శ్లోకాల పారాయణంతో కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైంది.
మధ్యలో ప్రదర్శించిన భారతనాట్యం,చిన్నారుల దైవభక్తి గీతాలు సభికులను విశేషంగా ఆకట్టుకొని ఘన ప్రశంసలు అందుకున్నాయి.అనంతరం ముఖ్య వక్త చేబోలు రవిశంకర్ చేసిన ప్రేరణాత్మక ప్రసంగం సభకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. హిందూత్వం, సనాతన ధర్మం యొక్క విశిష్టతను వివరిస్తూ,హిందూ ధర్మం ఒక మతం కాదని-అది జీవన విధానమని, దానిని కాపాడుకోవడం ప్రతి హిందువుని బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని తరతరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,పిల్లలకు చిన్నతనం నుంచే హిందూ విలువలు,ధర్మబోధనలు నేర్పాల్సిన అవసరం ఉందని సూచించారు.కుల,వర్గ భేదాలు లేకుండా హిందువులంతా ఐక్యంగా నిలబడితేనే ధర్మ పరిరక్షణ సాధ్యమని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కులవృత్తులకు చెందిన విశిష్ట వ్యక్తులను నిర్వాహకులు ఘనంగా సన్మానించి,వారికి భగవద్గీత గ్రంథాలను బహూకరించారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో దాతల సహకారం అమూల్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. హిందూ సమ్మేళనానికి హాజరై సభను విజయవంతం చేసిన ప్రతి హిందూ బంధువుకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బలభద్రపురం హిందూ సమ్మేళనం సనాతన ధర్మ చైతన్యానికి దిశానిర్దేశం చేసిన సభగా నిలిచింది అని పలువురు అభిప్రాయపడ్డారు.

## శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 9వ విడత స్వచ్ఛభారత్ కార్యక్రమం




**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 14:**

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 14. 12. 2025 అనగా ఆదివారం 9వ విడత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్డులో గల ఫైర్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ మన ప్రధానమంత్రి పెద్దలు నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. గతవారం గవర్నమెంట్ హాస్పిటల్ పరిసరాలు మొత్తం శుభ్రం చేశామని, ఈ వారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా హాస్పిటల్ పరిసరాలలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు గోవిందరెడ్డి తెలిపారు.
ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ రామకృష్ణ సేవాసమితి వారు ప్రతి ఆది వారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకమని, రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఈ విధంగా కార్యక్రమం నిర్వహించడం గ్రీన్ మాచర్ల - స్వచ్ఛ మాచర్ల కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులందరినీ అభినందించారు .శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వార్డుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని ఎవరైనా ఎక్కడైనా అపరిశుభ్రంగా ఉంటే శ్రీ రామకృష్ణ సేవా సమితి వారిని సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా గోవిందురెడ్డి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు పి. హరిబాబు, సిహెచ్.రుక్మిణి, తాడూరి శ్రీనివాసచారి, తాడూరి కళ్యాణి,సాల్మన్ ఖాన్ , సుందరమ్మ, మారుతి, నాయక్, విజయ్ కుమార్ , సహానా ఖాన్ ,రేహాన్ ఖాన్, ఏఎన్ఎంస్ ,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవాని దీక్ష దారుల ఇరుముడి...పూజల్లో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- దీక్షల విరమణకు వెళుతున్న స్వాములకు... పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**- అత్యంత నియమ నిష్ఠలతో దీక్షలు ముగించుకున్న సర్వమాలాదారులకు....నా అభినందనలు: ఎమ్మెల్యే రాము**
**- అత్యంత నియమ నిష్ఠలతో మండల కాలం పాటు భక్తి శ్రద్ధలతో దీక్షలు ముగించుకున్న సర్వమాలాదారులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందనలు తెలిపారు.**



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.14.**

గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న భవాని దీక్షదారుల ఇరుముడి పూజల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఉదయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షాదారులతో కొద్దిసేపు ఆయన మాట్లాడారు.
అనంతరం గుడివాడ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పండ్లను దీక్ష విరమణకు వెళ్తున్న , భవాని, అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..**

41రోజులకు పైగా భక్తిశ్రద్ధలతో దీక్షలుపూర్తిచేసుకున్న, విరమణకు వెళుతున్న మాలాదారుల ఇరుముడి పూజల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు.
ఇరుముడి కట్టుకున్న దీక్ష దీక్షాదారులందరూ తమ మొక్కులను అమ్మవారికి సమర్పించి, తమ దీక్షలను సంపూర్ణంగా పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. దీక్షలు విరమించుకునే భక్తుల కోసం ఇంద్రకీలాద్రిపై ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఉండాలని ఎమ్మెల్యే రాము ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, చైర్మన్ పట్టపు చిన్న, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు ,జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, భవాని , కోసూరి ఆంజనేయులు, పడాలి సౌమ్య,పవన్, షేక్ నాగూర్ భాష, మోటూరు విటల్ సాయి, దీక్ష దారులు పాల్గొన్నారు.

## బిల్లా ఒపోస్ పెయింట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14**

లక్కిరెడ్డిపల్లికి చెందిన టిడిపి కార్యకర్త కుర్ర సునీల్ ఆహ్వానం మేరకు... బిల్లా ఒపోస్ పెయింట్స్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆయనకు లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎండి షఫీ నాయక్ ఆధ్వర్యంలో పటాకులు కాలుస్తూ పూలు చల్లుతూ శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పెయింట్ సోదరులు అందరూ 2024 మేము ఎన్నికల ప్రచారంలో ఉండగా శ్రీ వరసిద్ధి వినాయక పెయింటింగ్ యూనియన్ సంఘం వ్యవస్థాపకుడు చినకొండా భాస్కర్ అధ్యక్షుడు చిన్న కొండ సుధాకర్ తరపున ఆనాడు మాకు వారి మద్దతు తెలియజేశారు పెయింట్ సోదరులు ప్రస్తుతం వస్తున్న నూతన గృహాలకు ఈ యూనియన్ లో ఉన్న మెంబెర్లతో పనిచేయించుకోవాలని కార్యకర్తలకు ప్రజలకు సూచించాడు అలాగే ఐడెంటి కార్డులు ఉన్న ప్రతి ఒక్కరూకి తొందరలో లక్కిరెడ్డి పల్లె చుట్టుపక్కల ప్రాంతాలలో నూతన గృహాలకు స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చాడు ఈ పెయింటింగ్ యూనియన్లో పనిచేస్తున్న అందరూ కలసి గ్రూప్ ఇన్సూరెన్స్ లాంటిది ఏదైనా ఉంటే అమౌంట్ మేమే కడతామని తెలియజేశాడు
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ , క్లస్టర్ ఇంచార్జ్ శంకరపు జయరాం సిద్ధక వెంకటరామిరెడ్డి, రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేష్ ,టిడిపి సీనియర్ నాయకులు యాగంటి పాపయ్య , కావలి ఆంజనేయులు, బాలే పెద్ద రెడ్డప్ప, ఐటీడీపీ అధ్యక్షుడురౌతుశివశంకర్, ఆదిమూలం రామచంద్ర, రాజు, తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య, మహిళా నాయకురాలు, రౌతు రమ్య రాయల్ , ఆదిమూలం గంగయ్య, గంట వెంకటకృష్ణ, జానకిడు బాలాజీ, ఆదిమూలం పూజ,బీదవాని గంగయ్య, ధన కుమార్, బీద గాని చిన్న గంగయ్య, జానకి ఆంజనేయులు,లడ్డు, మల్లి, కావలి కిరణ్, టైగర్ పవన్, నాగేంద్ర, పెయింటర్స్ యూనియన్ నాయకులు, లక్కిరెడ్డిపల్లి మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి

## మాచర్ల ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు చెప్పిన యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య



మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ నందరెడ్డి కి పుష్ప గుచ్ఛం ఇచ్చిన దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లిం గా బ్రహ్మయ్య

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి, డిసెంబర్14

మాచర్ల ఎమ్మెల్యే జూలకం టి బ్రహ్మానందరెడ్డిని ఆది వారం పార్టీ కార్యాలయం లో నూతనంగా నియ మించబడిన దుర్గి వ్యవ సాయ మార్కెట్ యా ర్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య అతని అనుచరులు కలి శారు. దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కి నన్ను ఎంపిక చేయుటకు సిఫారస్ చే సినందుకు ఎమ్మెల్యే కు పుష్ప గుచ్ఛము ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 18 మంది తో నూతన కమిటీ సభ్యులను నియ మించి రైతుల సంక్షే మాభివృధి కోసం కృషి సల్పు తున్నందుకుఎమ్మె ల్యే ను అభినందించారు. నూతన కమిటీ ప్ర మాణ స్వీకారమహోత్సవం గురించిఆయనతో చర్చించారు. త్వరలోదుర్గి వ్యవసాయ మార్కెట్ లో జరిగే ప్రమా ణ స్వీకారమహోత్సవం లో అతిరధ మహారధులతో పాటుతమరు పాల్గొనాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో టిడిపి దుర్గి మండలఅధ్యక్షులు దుగ్గంపూడి జానకి రామ య్య, టిడిపి సీనియర్ నాయకులు లింగా పుల్ల య్య,పార్టీ బలోపేతానికి కృషి చేసిన టిడిపి యువ నాయకులు లింగా సాం బశివరావు,తదితరులు ఉన్నారు.

## పిన్నెల్లి సోదరులు నరహంతకులు : బుద్ధా వెంకన్న




జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 14

పేదలంటే పిన్నెల్లి (రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి)సోదరులకు చులకన అని, పిన్నెల్లి బ్రదర్స్ అరాచకాలకు జగన్ దే బాధ్యత అని, గతంలో నాపై, బోండా ఉమ పై దాడులు చేయించారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. తురక కిషోర్ పై హత్యాయత్నం వెనుక పిన్నెల్లి బ్రదర్స్ ఉన్నారని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే అరెస్టులు జరిగాయని, జగన్ మళ్లీ సీఎం కావడం కలే అని బుద్ధా వెంకన్న అన్నారు.

## రెంటచింతల మండలం లో రూ.2.60 కోట్లతో అభివృద్ధి పనులు..!
## మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ..!





జనసముద్రంన్యూస్, రెంటచింతల, డిసెంబర్ 14

ఎన్ఆర్జీఎస్, జిల్లా పరిషత్ నిధులు దాదాపు రూ.2 కోట్ల 60 లక్షల వ్యయంతో మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భూమి పూజలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా రెంటాల గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించగా.., రెంటచింతల, రైలుపేటలో రూ. 15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించనున్న రూ. 44 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ, వైఆర్ఎస్ స్కూల్ పక్కన బీసీ కాలనీలో మరో రూ. 15 లక్షలతో నిర్మించిన మరో రోడ్డును ప్రారంభించారు. ఆ తరువాత మిట్టగుడిపాడు రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయగా.., జెట్టిపాలెం, మల్లవరం గ్రామాల్లో రూ.20 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన చేసి, ప్రారంభించారు. అనంతరం పశర్లపాడు గ్రామంలో రూ. 10 లక్షలు, తుమ్మకోట గ్రామంలో రూ. 15 లక్షలు, పాలువాయి గ్రామంలో రూ. 25 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. చివరగా పాలువాయి జంక్షన్ నందు జిల్లా పరిషత్ నిధులతో రూ. 60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ కాలువలను ప్రారంభించి, శిలాఫలకాన్ని అవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులిచర్ల ట్రస్టు ద్వారా రోగులకు మందుల పంపిణీ




జనసముద్రం న్యూస్, దేవాడా (నమ్మి దొడ్డి జంక్షన్)విశాఖపట్నం,డిసెంబర్15,

ఈరోజు ఉదయం నమ్మిదొడ్డి జంక్షన్ దేవాడ గ్రామం 77వ వార్డులో పులిచర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫోర్ ఎస్ హాస్పిటల్ స్పెషలిస్టులు అన్ని స్పెషలిస్ట్ డాక్టర్లతో మేఘ క్యాంపు నిర్వహించినారు. ఈ మెడికల్ క్యాంపులో నాలుగు వందల మంది వరకు వాళ్ళ ఆరోగ్య సమస్యల గురించి చెక్ చేసి. వాళ్లకి సంబంధించిన అన్ని జబ్బులకి వాళ్లకి కావాల్సిన మందులు ఫ్రీగా ఇవ్వడం జరిగినది. పులిచర్ల ట్రస్ట్ డాక్టర్ రవిశంకర్ ఎంఎస్ ఆర్తో ఆధ్వర్యంలో చాలా బాగా జరిగినది. సోషల్ సర్వీస్ మెన్ పులిచెర్ల ఫణి కుమార్ గారు కూడా ఈ మెగా క్యాంపులో పాల్గొన్నారు.

## ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ని పరామర్శించిన జర్నలిస్ట్స్



జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 14

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఐదు రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేయించుకొని రాగా, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి సీనియర్ జర్నలిస్ట్, మాచర్ల నియోజకవర్గ సాక్షి ఇంఛార్జ్ నాగేశ్వరరావు, జి.బాబు, పివిఆర్ న్యూస్ యూట్యూబ్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవిఆర్ యాదవ్ లు పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

## పోలవరం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి





ఏలూరు జిల్లా, పోలవరం మండలం
,జనసముద్రం న్యూస్ డిసెంబర్ 15

పోలవరం మండలం కొత్త నూతన గూడెం గ్రామానికి చెందిన కొణతాల దొరబాబు గారి తల్లి మాజీ సొసైటీ డైరెక్టర్ సుబ్బయ్యమ్మా గారు మరణించినారు నేడు వారి స్వగ్రామానికి వెళ్లి పార్థిక దేహానికి నివాళులర్పించిన పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం జనసేన మండల ప్రెసిడెంట్ గుణపర్తి చిన్ని, తెలుగుదేశం మండల కన్వీనర్ వంగిన తెలుగుదేశం పోలవరంమండల కన్వీనర్ మంగిన కొండ వారి వెంట నల్ల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## మద్దికల్ గ్రామ అభివృద్ధి తన లక్ష్యం,,
## మద్దికల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి చిలకాని కనకయ్య,,





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
సిరిపురం మధుకర్ డిసెంబర్ 14:

భీమారం మండలంలోని మద్దికల్ గ్రామ సమగ్ర అభివృద్ధి తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిలకాని కనకయ్య అన్నారు, ఆదివారం రోజున మద్దికల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు, సర్పంచ్ అభ్యర్థి చిలకని కనకయ్య మాట్లాడుతూ మద్దికల్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈనెల 17వ తారీఖున జరిగే ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి ప్రజలు గెలిపించగలరని అన్నారు,

ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు

## నేడు వైసిపి ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగే ర్యాలీ ని జయప్రదం చేయాలి.



పుల్లల చెరువు,డిసెంబర్ 15 జన సముద్రం న్యూస్ .

ఈ నెల 15 వ తేదీ సోమవారం అనగా నేడు వైసిపి ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణం లో జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని వైసిపి మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు.వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,రాష్ట్ర అధికారప్రతినిది,ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చలో ఒంగోలు కార్యక్రమం జరుతుందని,మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసే కూటమి ప్రభుత్వ విధానానికి నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాలపేపర్లనుజిల్లాఅధ్యక్షులు బూచేపల్లి. శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు నుండి తాడేపల్లి లోని పార్టీ కేంద్రకార్యాలయానికి తరలించే సందర్భంగా ఒంగోలు పట్టణం లోని చర్చి సెంటర్ వైఎస్సార్ విగ్రహం నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరుగుతుందని,ఈ కార్యక్రమానికి మండలంలోని ముఖ్య నాయకులు,ఎంపిపి,జడ్పిటిసి,వైస్ ఎంపిపి, సర్పంచులు,ఎంపిటిసిలు, వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు,సభ్యులు, వైసిపి మహిళా విభాగం నాయకురాళ్లు, సభ్యులు,సోషల్ మీడియా సభ్యులు తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఉదయం 8 గంటలనుండి దేవరాజు గట్టు సర్కిల్ నుండి ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఒంగోలు వెళ్ళటం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ ఉద్యాన యూనివర్సిటీ కి మంచి రోజులు వచ్చాయి..!!

**- ప్రభుత్వం ఉద్యాన యూనివర్సిటీ కి కొత్త ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ కె. ధనుంజయరావును నియమిస్తూ ఉత్తర్వులు**

**- ఇప్పటి వరకు డాక్టర్ కె. ధనుంజయరావు యూనివర్సిటీలో డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ గా ఉంటున్నారు.**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్
డిసెంబర్ 15 జనసముద్రం న్యూస్

ప్రభుత్వ ఉద్యాన యూనివర్సిటీ బాధ్యతలను కొత్తగా ఇంచార్జి వైస్ ఛాన్సలర్ భాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె. ధనుంజయరావుకు 2024 ఆగష్టు నుండి యూనివర్సిటీలో ఉద్యోగుల ఎలా ఇబ్బంది పడ్డారు, బదిలీల్లో జరిగిన అవినీతి గురించి పూర్తి అవగాహన ఉంది. యూనివర్సిటీ చరిత్రలో లేనివిదంగా అనేక మందిని బదిలీల పేరుతో వేధింపులకు గురైయ్యారు.

ఆ బదిలీల్లో లక్షల రూపాయలు చేతులు మారినట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. కొందరు స్వేచ్ఛగా అవినీతికిపాల్పడినట్లు ఉద్యోగులు ఆరోపస్తున్నారు. మదనపల్లి దగ్గర కొత్తగా ఏర్పాటు చేయబడ్డ పరిశోధన స్థానంలో నాటడానికి రైల్వే కోడూరు దగ్గర ఉన్న ఒక ప్రైవేట్ హార్టికల్చర్ నర్సరిలో దాదాపు నాలుగు లక్షలకు మొక్కలు కొనడానికి బిల్లు పెట్టారు కానీ ఆ మొక్కలు తెచ్చి నాటేలోపే ఆ పరిశోధన స్థానం అధిపతిని వెంకటరామన్నగూడెం కు బదిలీచేసి సరిగా పనిచెయ్యడు అన్న ఆరోపణలు ఉన్న వ్యక్తిని ఆ మదనపల్లి పరిశోధన స్థానం అధిపతిగా నియమించి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ హోదాలో ఉన్న వ్యక్తి అనంతరాజుపేట కళాశాలలో పనిచేస్తున్న ఒక కాంట్రాక్టు ఉద్యోగి ద్వారా మూడు లక్షల ఎనబయ్ వేల రూపాయలు నగదు రూపంలో తెప్పించుకున్నట్లు తెలిసిసింది. సదరు పరిశోధన స్థానం అధిపతి పరిశోధన స్థానం నందు ఎలాంటి కూలీలతో పనిచేయించకుండనే చేయించినట్లు బిల్లులు పెట్టి నెలకు డెబ్బై వేలకు పైగా సొమ్ము చేసుకొంటున్నట్లు తెలిసింది. అలాగే దిబ్బ ఎరువు తొలించకుండానే బిల్లులు పెట్టి సొమ్ము చేసుకున్నట్లు తెలిసింది మరి అలాంటి వ్యక్తిని ఉద్దేశపూర్వకంగానే అక్కడ అధిపతిగా నియమించినట్లు తెలిసింది. లేబర్ కూలీలను పరిశోధన స్థానం అధిపతి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలోకి ఎందుకు తెప్పించుకున్నట్లు? అలాగే దిబ్బ ఎరువు కొంటే అదికూడా వ్యక్తిగత ఖాతాకు ఎందుకు జమా అయ్యాయి ప్రాంతీయ ఖతల కార్యాలయం నుండి నిబంధనలకు వ్యతిరేకంగా వ్యక్తిగత ఖాతోలోకి ఎలా వేశారు? అనేది ప్రశ్నగా మిగిలింది. దీనిపైన యూనివర్సిటీ డైరెక్టర్ దృష్టి పెట్టి లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కొందరు ఉద్యోగులు కోరుతున్నారు. విచ్చలవిడి అవినీతికి వైస్ ఛాన్సలర్ చెక్ పెడతారని అందరూ ఆశిస్తున్నారు. గతంలో ప్రభుత్వం ఆమోదించకుండానే అనేక కార్యాలయాలలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టు కేటాయించడం సూపరింటెండెంట్ పోస్టు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టులలో కావాల్సిన వారిని నియమించి సూపరింటెండెంట్ పోస్టు కాని అసిస్టెంట్ పోస్టులలో కృషి విజ్ఞాన కేంద్రాలలో ఎస్సి సామజిక వర్గం వారిని నియమించడం విమర్శలకు దారితీస్తుంది. ఇంచార్జి వైస్ ఛాన్సలర్ పదవీ విరమణ తేదీ గత ఆగష్టుతో ముగిసినా అధికారిక బంగ్లా నందు ఉండటం తానే వి సి అంటూ నేనే వస్తానంటూ అధికారం చేలాయించడం నెలకు లక్షలు కరెంట్ బిల్లులు యూనివర్సిటీ చెల్లించడం పదవీ విరమణ తేదీ ముగిసినా రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడం రిజిస్ట్రార్ పనితీరుపైన అనేక విమర్శలు ఉన్నాయి. కొత్తగా వైస్ ఛాన్సలర్ గా ఛార్జ్ తీసుకున్న డాక్టర్ కె. ధనుంజయరావు గారు ఇలాంటి వాటిపైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటారని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్ కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ వద్ద జరిగిన వైసీపీ శాంతియుత నిరసన కార్యక్రమం



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 14

పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పై రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా అక్రమ కేసులు బనాయించిన కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, అక్రమ అరెస్టులను ఖండిస్తూ హైదరాబాద్ లోని కెపిహెచ్ బి టెంపుల్ బస్ స్టాప్ వద్ద వైసీపీ నేతలు, కార్యకర్తలు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపత్రి చంద్రశేఖర్,రాష్ట్ర అధికార ప్రతినిధులు కారుమూరి వెంకట రెడ్డి, ఆరె శ్యామల , రాష్ట్ర ఐటీ వింగ్ అధ్యక్షుడు సునీల్ రెడ్డి ,రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ గుడపురెడ్డి వీరశేఖర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు బి.శివారెడ్డి మరియు రాష్ట్ర ఐటీ,సోషల్ మీడియా సభ్యులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## భీమారం గ్రామాభివృద్ధే నా ఎజెండా - సర్పంచ్ అలకాటి భాగ్యలక్ష్మి తిరుపతి.



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
సిరిపురం మధుకర్ డిసెంబర్ 14: భీమారం

గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తన ప్రధాన సంకల్పమని భీమారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అలాకాటి భాగ్యలక్ష్మి –తిరుపతి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గ్రామంలోని పలు కాలనీలలో ప్రజలతో నేరుగా మమేకమై ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రాథమిక వసతుల లోపాలను తొలగించడమే తన తొలి ప్రాధాన్యమని తెలిపారు.

తాగునీటి సరఫరా మెరుగుదల, పరిశుభ్రత కార్యక్రమాల బలోపేతం, వీధిదీపాల ఏర్పాటు, మురుగు నీటి కాలువల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణంవంటిఅంశాల్లోకార్యాచరణ రూపొందిస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ అభ్యర్థితోనే సాధ్యమని కావున తనను గెలిపించాలని ప్రజలను కోరారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అన్ని కులసంఘాల నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136